క్లుప్తంగా

89వ వార్డులో ఆడారి మాలతి ప్రచారం


దీపఆర్‌నగర్‌లో మహిళలతో మాట్లాడుతున్న ఆడారి మాలతి

గోపాలపట్నం: జీవీఎంసీ 89వ వార్డు డీఏఆర్‌నగర్‌లో పశ్చిమ వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ సతీమణి ఆడారి మాలతి సోమవారం సాయంత్రం ప్రచారం నిర్వహించారు. ఆమెకు స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలు, ఇబ్బందులు తెలుసుకున్నారు. వారికి కుంకుమ బొట్లు పెడుతూ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆడారి ఆనంద్ కుమార్‌ను, ఎంపీ అభ్యర్థిగా బొత్స ఝాన్సీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు అయితంశెట్టి రేణుకా గోపాలకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ ఆళ్ల పైడిరాజు, డీకే ఫౌండేషన్ వ్యవస్థాపకుడు దొడ్డి కిరణ్, గృహ సారథులు, కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆనంద్ గెలుపు కోసం ప్రచారం


59వ వార్డు చైతన్యనగర్ వద్ద ప్రచారం చేస్తున్న పార్టీ నాయకులు

మల్కాపురం: వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ గెలుపు కోరుతూ ఆ పార్టీకి చెందిన పలువురు డోర్ టూ డోర్ ప్రచారాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా 59వ వార్డు పరిధి వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీయాదవ్ ఆధ్వర్యంలో ములగాడ హౌసింగ్‌కాలనీ వద్ద సోమవారం ఉదయం ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆ ప్రాంత నాయకులు రాజు, కర్రి లక్ష్మి పాల్గొని మంచికి నిలువుటద్దం మన ఆనంద్‌కుమార్ అని, అలాంటి వ్యక్తికి మనం ఓటు వేసి గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ప్రజలకు వివరించారు. నిత్యం ప్రజల మధ్య ఉండే ఆనంద్ అన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు అభ్యర్థించారు. కార్యక్రమంలో ఆ ప్రాంత గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

2న దళితుల ఆత్మీయ సదస్సు

పెదగంట్యాడ: వచ్చే నెల 2న పెదగంట్యాడ ఎస్సీ కాంప్లెక్స్ వద్ద నిర్వహించనున్న దళితుల ఆత్మీయ సదస్సును విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్పుపూడి పరదేశి కోరారు. స్థానిక బీసీ రోడ్డులోని టీఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఈ బహిరంగ సభకు ఎస్సీ, ఎస్టీ సోదరులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. సమావేశంలో గంట్యాడ గురుమూర్తి, గంట్యాడ గోవిందరాజు, వెంకటేష్, సంపూర్ణం, హేమీమా, కల్పన, శ్రీదేవి, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

సదస్సు విజయవంతం చేయాలి

కూర్మన్నపాలెం: పెదగంట్యాడలో మే 2న నిర్వహించనున్న దళితుల ఆత్మీయ సదస్సును విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మార్పుపూడి పరదేశి కోరారు. కూర్మన్నపాలెం వుడా ఫేజ్-1లోని ఓ ఫంక్షన్ హాల్లో మాటూరి శ్రీనివాసరావు అధ్యక్షతన 79, 85, 86, 87, 88, 89 వార్డుల్లోని వైఎస్సార్‌సీపీ ఎస్సీ, ఎస్టీ కార్యకర్తలతో సోమవారం నిర్వహించిన సమావేశంలో పరదేశి మాట్లాడారు. దళితుల అభ్యున్నతి కోసం కృషి చేసిన వైఎస్సార్ సీపీనే మళ్లీ గెలిపించుకుందామన్నారు. సదస్సుకు గాజువాకలో ఉన్న ఎస్సీ, ఎస్టీ సభ్యులందరూ హాజరై సంఘీభావం తెలియజేస్తూ సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో బలిరెడ్డి పెంటయ్య, గాలి ఆనంద్ వై.మస్తానప్ప, బత్తిన సత్తిబాబు, కొల్లి దేముడు, డాక్టర్ విజయ్‌కుమార్, జి.నిర్మల, ఎస్.పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తర భారతీయులకు అండగా ఉంటా

- వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్

మల్కాపురం : భక్తిభావం, శత్రువైనా సరే చిరునవ్వుతో పలకరించే గుణం ఉత్తర భారతీయుల సొంతమని, వారు ఒక్కసారి మాటిస్తే కట్టుబడి ఉంటారని వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. 60వ వార్డు పరిధి జవహర్‌నగర్‌లో సోమవారం ఉత్తర భారతీయులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆడారి ఆనంద్ కుమార్ హాజరయ్యారు. వార్డు కార్పొరేటర్ పి.వి.సురేష్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ ప్రాంతంలో నివాసముంటున్న ఉత్తర భారతీయ కుటుంబాలు ఎంతో ఓర్పు గలవారని, ఇక్కడ ప్రజలతో వారు కలిసిపోయి స్నేహంగా ఉంటున్నారన్నారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఉంటున్న ఉత్తర భారతీయుల సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని, తాను గెలిచి వెంటనే సమస్యలను తప్పక పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడ నివాసం ఉండి, ఓటు హక్కు కలిగిన ఇతర రాష్ట్రాల వారికి కూడా జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన పథకాలు పొందారని గుర్తు చేశారు. ఉత్తర భారతీయులకు ఏ చిన్న కష్టం వచ్చిన వార్డు కార్పొరేటర్ పి.వి.సురేష్ ద్వారా తన వద్దకు వస్తే తప్పక పరిష్కరిస్తానని ఆయన వివరించారు. కార్యక్రమంలో పశ్చిమ ఎన్నికల పరిశీలికులు పీలా ఉమారాణి, నాయకులు, ఉత్తర భారతీయులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఆడారి ఆనంద్‌కుమార్

ఆనంద్‌ను గెలిపిస్తే ప్రతీ ఇంటా ఆనందమే

- డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్
- 52వ వార్డులో విస్తృత ప్రచారం

విశాఖ విద్య: పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఆడారి ఆనంద్ కుమార్‌ను గెలిపిస్తే ప్రతీ ఇంటా ఆనందమేనని డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, విశాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లా కృష్ణ అన్నారు. నియోజక వర్గంలోని 52వ వార్డు ఎస్ఏడీ ఏరియా, న్యూ కరాస, శాంతినగర్ ఏరియాల్లో సోమవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాలనీల్లో ఇంటింటికీ తిరిగి ఎమ్మెల్యేగా ఆడారి ఆనంద్ కుమార్, ఎంపీగా బొత్స ఝాన్సీలను గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఐదేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, ఈ దఫా ఎన్నికల్లో గెలిస్తే కొనసాగించే మేనిఫెస్టోను వివరించారు. కాలనీవాసులు, ముఖ్యంగా మహిళలు వారికిమద్దతు తెలిపి, స్వచ్ఛందంగా తరలివచ్చి వారితో పాటు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్తగా ఆడారి ఆనంద్‌కుమార్ రాజకీయాలకు అతీతంగా ఎన్నో సేవాకార్యక్రమాలతో ప్రజాభిమానం చూరగొన్నారన్నారు. అలాంటి వ్యక్తి ఎమ్మెల్యేగా ఉంటే, ఎంత మేలు జరుగుతుందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ప్రజాశ్వీరాదంతో ఎస్ఏడీ పరిసర ప్రాంతాలు రహదారులు, డ్రైనేజీలు, గ్రీన్‌బెల్ట్ పార్కులు ఇలా సర్వాంగ సుందరంగా కనిపిస్తున్నాయంటే , ఇందులో ఆడారి ఆనంద్ కుమార్ కృషి ఉందన్నారు. సేవాభావం గల ఆనంద్ కుమార్ ఇప్పటికే ఎంతో మందికి తన సొంత నిధులతో పింఛన్లు ఇస్తున్నారన్నారు. ఎమ్మెల్యేగా ఆడారి ఆనంద్‌కుమార్, ఎంపీగా బొత్స ఝాన్సీ గెలుపు ఖాయమని, అయితే వార్డుల నుంచి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో 52వ వార్డు పార్టీ నాయకుడు జియ్యాని మారుతీ, జియ్యాని విజయ్, జీ రామకృష్ణ, మహిళా నాయకురాలు శ్రీదేవి వర్మ పాల్గొన్నారు.


కరపత్రాలను అందజేస్తున్న డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, అల్లా కృష్ణ

సుర్రుమంటున్న సూరీడు


మధ్యాహ్నం సమయంలో నిర్మానుష్యంగా ఉన్న జాతీయ రహదారి


తాటి ముంజెల విక్రయాలు

గోపాలపట్నం: ఎండలు మండుతున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో కూడా బయటకు రాని పరిస్థితి ఉంది. ఉదయం 8 గంటలయ్యేసరికి సూరీడు సుర్రుమంటున్నాడు. మధ్యాహ్నం మరింత వేడిపుట్టిస్తున్నాడు. వడగాడ్పులతో జనం విలవిలాడిపోతున్నారు. చల్లని చెట్టు నీడ కోసం తహతహలాడుతున్నారు. గోపాలపట్నం పరిశర ప్రాంతాల్లో వడగాడ్పులకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకువచ్చేవాళ్లకు కోసం జీవీఎంసీ ఎక్కడిక్కడే చలివేంద్రాలు ఏర్పాటు చేసింది. అలాగే శీతల పానీయాలకు డిమాండ్ పెరిగింది. జాతీయ రహదారిలో తాటి ముంజెలు విక్రయాలు జోరందుకున్నాయి. ఇవి వేసవి తాపాన్ని తీర్చడమే కాకుండా తక్షణ శక్తిని ఇస్తున్నాయి. వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవడం ఎంతైనా అవసరమని వైద్యులు సూచిస్తున్నారు. మధ్యాహ్నం 11 తరువాత ఎండలోకి వెళ్లకుండా ఉండడమే మంచిదని చెబుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళితే టోపీ, గొడుగు వేసుకోవాలని చెబుతున్నారు. ఎక్కువగా తాగునీరు, మజ్జిగ తీసుకోవాలని చెబుతున్నారు


మండుటెండలో శీతల పానీయాల కోసం గుమిగూడిన జనం

రాజేశ్వరరావుకు సత్కారం


రాజేశ్వరరావును సత్కరిస్తున్న కళాసేవా పీఠం సభ్యులు

గోపాలపట్నం: ఈస్ట్ కోస్టు రైల్వే శ్రామిక్ యూనియన్ ఎలక్ట్రిక్ లోకోషెడ్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్‌గా నూక రాజేశ్వరరావు ఎన్నికైన సందర్భంగా గోపాలపట్నం కళా సేవా పీఠం సభ్యులు ఘనంగా సత్కరించారు. కళాసేవా పీఠంలో సభ్యుడైన రాజేశ్వరరావు పలు సేవా కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారని పీఠం అధ్యక్షుడు గొకరల రామదాసు అన్నారు. ఈ కార్యక్రమంలో నందవరపు సోములు, కంపర అప్పారావు, చందు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఆడారికి ఓటేస్తే అభివృద్ధికి వేసినట్టే

గోపాలపట్నం: ఆడారి ఆనంద్‌కు ఓటేస్తే అభివృద్ధికి వేటు వేసినట్టేనని వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ సతీమణి ఆడారి మాలతి అన్నారు. సోమవారం జీవీఎంసీ 92వ వార్డు పరిసింహాసనగర్, పద్మనాభనగర్ ప్రాంతాల్లో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిశారు. వారి సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. సంక్షేమ పథకాలు ఏవిధంగా అందుతున్నాయో ఆరా తీశారు. ఇంటింటికి వెళ్లి ముత్తయిదువులకు కుంకుమ బొట్లు పెట్టి ఆడారి ఆనంద్‌కుమార్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రజా సంక్షేమ పథకాలు అందించారని, మళ్లీ ఆ సంక్షేమ పథకాలు అమలు కావాలంటే జగనన్నే రావాలని అన్నారు. కార్యక్రమంలో పశ్చిమ ఎన్నికల పరిశీలకురాలు పేడాడ రమణి కుమారి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గుణిశెట్టి శ్రీనివాసరావు, 92వ వార్డు అప్పలస్వామి నాయుడు, గృహ సారథులు, కన్వీనర్లు నాయకుల, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న ఆడారి మాలతి, బెహరా భాస్కరరావు

సముద్రాలపై అవగాహన అవసరం

ఏయూ క్యాంపస్: సముద్రాలపై అవగాహన కల్పించడం, వాటి సంరక్షణ దిశగా ప్రజలను నడిపించడం ఎంతో అవసరమని గీతం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ఆచార్య కె.ఎస్.కృష్ణ అన్నారు. బీచ్ రోడ్డులోని ఐసీఏఆర్-సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీష్ టెక్నాలజీ 67వ వ్యవస్థాపక దినోత్సవంలో ఆయన మాట్లాడారు. సముద్ర జీవావరణంపై ప్రజల్లో చైతన్యం పెంచాలని, వాటి ప్రాముఖ్యతను తెలియజెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

విశాఖపట్నం ఐసీఏఆర్-సీఐఎఫ్‌టీ సైంటిస్ట్ ఇన్‌చార్జి డాక్టర్ యు.శ్రీధర్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో తమ సంస్థ సాధిస్తున్న ప్రగతిని, విశేషాలను వివరించారు. నిబద్ధత ప్రగతి, ఆవిష్కరణ దిశగా సాగిస్తున్న అభివృద్ధిని నిదర్శనంగా 67వ వ్యవస్థాపక దినోత్సవం నిలుస్తోందన్నారు. ఆరు దశాబ్దాలుగా ఎంతో ముఖ్యమైన పరిశోధనలను తమ కేంద్రం నిర్వహించిందన్నారు. ఐసీఏఆర్-సీఎంఎఫ్ఆర్ఐ ప్రాంతీయ కేంద్రం రీజినల్ హెడ్ డాక్టర్ జోయ్ కిజకుడన్ మాట్లాడుతూ చేపల పెంపకం పరిశ్రమలకు, ఈ రంగానికి దిక్సూచిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు బ్యాలన్సింగ్ ఓషన్ హెల్త్ అండ్ హ్యూమన్ నీడ్స్ అంశంపై పోటీలు నిర్వహించారు. జీవీఎంసీ మధురానగర్ పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు. వారికి అతిథులు బహుమతులు, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.


మధురానగర్ పాఠశాల విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న అతిథులు

నృత్య కళాకారులకు సత్కారం

అగనంపూడి: నంది అవార్డు గ్రహీత, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు సాధించిన జె.సురేష్ కుమార్, ఇంటర్నేషనల్ డాన్స్ అవార్డు గ్రహీత కోరువాడ నాగమణిలను అగనంపూడికి చెందిన ప్రజా సంఘాలు ఘనంగా సత్కరించాయి. అంతర్జాతీయ నృత్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరిని సత్కరించారు. కళాకారులను ప్రోత్సహించాలని నటశేఖర కళా సమితి వ్యవస్థాపకుడు విందుల వరహాలు, దువ్వాడ రైల్వేస్టేషన్ కన్సల్టెన్సీ కమిటీ సభ్యుడు కొలిపాక అప్పారావు, లయన్స్ క్లబ్ జిల్లా చైర్‌పర్సన్ కిడిమి హనుమంతురావు తదితరులు కోరారు.

‘పశ్చిమ’ బరిలో 13 మంది అభ్యర్థులు

కంచరపాలెం: విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో 13 మంది పోటీ పడుతున్నారని రిటర్నింగ్ అధికారి హుస్సేన్ సాహెబ్ తెలిపారు. జోనల్ కార్యాలయంలో నామినేషన్ల ఉపసంహరణ అనంతరం తుది జాబితాను ప్రకటించారు. అభ్యర్థుల సమక్షంలో పోటీలో ఉన్న పేర్లు, పార్టీలు, గుర్తులను కేటాయించినట్లు ఆయన వెల్లడించారు. పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి సంబంధించి పది రోజులు పాటు కొనసాగిన నామినేషన్ల ప్రక్రియలో ఎమ్మెల్యే స్థానానికి 13 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారన్నారు. 16 మంది నామినేషన్లు దాఖలు చేయగా.. వారిలో ముగ్గురు పోటీ నుంచి తప్పుకున్నారు. పశ్చిమ నియోజకవర్గానికి పరిశీలకులు సీతారామ్, జనరల్ పరిశీలకులుగా ఆక్తా జైన్, అమిత్ కుమార్‌లను పరిశీలకులుగా నియమించారన్నారు.


మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి హుస్సేన్ సాహెబ్

	అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.	అతుకుంశెట్టి రామచంద్రరావు	బీఎస్పీ	ఏనుగు
2.	ఆడారి ఆనంద్‌కుమార్	వైఎస్సార్‌సీపీ	సీలింగ్ ఫ్యాన్
3.	పీజీవీఆర్ నాయుడు(గణబాబు)	టీడీపీ	సైకిల్
4.	అత్తిలి విమల	సీపీఐ	కంకి కొడవలి
5.	బొట్టా కోటేశ్వరరావు,	భారత చైతన్య యువజన పార్టీ	కిసాన్
6.	మండపాటి శ్రీనివాసరాజు	జాతీయ జనసేన	పెన్ స్టాండ్
7.	వెలగాడ రవికుమార్	సమాజ్‌వాది	సైకిల్ పంపు
8.	జగ్గుమంత్రి వెంకట గణేష్	స్వతంత్ర	బ్యాటరీ టార్చ్
9.	కొయిలాడ జగదీష్	స్వతంత్ర	సీసీటీవీ కెమెరా
10.	జామి పార్వతి	స్వతంత్ర	డైమండ్
11.	పెదిరెడ్ల నానాజీ	స్వతంత్ర	ఏసీ
12.	వింజమూరి కిరణ్‌కుమార్	స్వతంత్ర	అల్మారా
13.	హెచ్ శివ చాణక్య దొర	స్వతంత్ర	బేబీ వాకర్

వైఎస్సార్ సీపీలో చేరికలు


పశ్చిమ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీలోకి చేరిన వారితో ఆడారి మాలతి

గోపాలపట్నం: జీవీఎంసీ 89వ వార్డు పరిధి టీడీపీ కార్యకర్తలు, మహిళలు వైఎస్సార్‌సీపీలో చేరారు. మర్రిపాలెం వుడాలేఅవుట్ పార్టీ కార్యాలయంలో సోమవారం వీరిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ సతీమణి ఆడారి మాలతి పార్టీ కండువలు వేసి ఆహ్వానించారు. ఈ వార్డు పరిధి ఖర్వేల్‌నగర్, సూర్యానగర్, చంద్రనగర్‌కు చెందిన సుమారు 50 మంది పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశ్చిమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ప్రతీ ఓటరుకు కలిసి ఫ్యాన గుర్తుకు ఓటు వేయాలని చెప్పాలన్నారు. నియోజకవర్గంలో ఆడారి ఆనంద్ కుమార్ కేవలం 18 నెలల్లో రూ.265 కోట్లు వెచ్చించి అభివృద్ధి పనులు చేయించారన్నారు. అధికారంలో వస్తే మరింత అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. పార్టీలకు అతీతంగా ఆయన పని చేస్తారని తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆడారి ఆనంద్‌ను, ఎంపీ అభ్యర్థిగా బొత్స ఝాన్సీకి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. కార్యక్రమంలో 89 వార్డు అధ్యక్షుడు అయితంశెట్టి రేణుకా గోపాలకృష్ణ, జేసీఎస్ క్లస్టర్ ఇన్‌చార్జ్ గేదెల మురళీకృష్ణ, డీకే ఫౌండేషన్ వ్యవస్థాపకుడు దొడ్డి కిరణ్, ఎన్నికల పరిశీలకురాలు పేడాడ రమణికుమారి తదితరులు పాల్గొన్నారు.

‘పోటీ నుంచి తప్పకోవాలని ఒత్తిడి తెచ్చారు’

కంచరపాలెం: పోటీ నుంచి తప్పుకోవాలని మల్కాపురం సీఐ సన్యాసినాయుడు తనపై ఒత్తిడి తెచ్చారని, ఆయన మాట వినకపోవడంతో విచారణ పేరుతో పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్లి దారుణంగా కొట్టారని పశ్చిమ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి కొయిలాడ జగదీష్ ఆరోపించారు. సోమవారం జ్ఞానాపురం జోనల్ కార్యాలయం వద్ద జగదీష్ తన కుటుంబ సభ్యులతో కలిసి మీడియాతో మాట్లాడారు. సీఐ దాడిచేసినట్టు పక్కా ఆధారాలున్నాయన్నారు. ఆ ఆధారాలతోనే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశానని వెల్లడించారు. తనకు ప్రాణహాని ఉందని, మల్కాపురంలో పోలీసు స్టేషన్‌లో మరో నలుగురు కానిస్టేబుళ్లపై చర్యలు తీసుకోవాలన్నారు.

జోరుగా వైఎస్సార్‌సీపీ ప్రచారం


గాంధీజీవీధిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు


ప్రచారం నిర్వహిస్తున్న వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు

సింధియా : రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఆయనను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని 62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు ప్రజలకు కోరారు. వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌ను అత్యధిక మెజారిటితో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం 62వ వార్డు గాంధీజీవీధి 119 పోలింగ్‌బూత్ పరిధిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో లక్ష్మణరావు పాల్గొన్నారు. గడప గడపకు వెళ్లి వైఎస్సార్‌సీపీ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదరిక నిర్మూలనకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తద్వారా రాష్ట్రంలోని అనేక సామాజిక వర్గాల ప్రజలకు ఆర్థిక చేయూతనిందించారన్నారు.

ఆయన బాటలోనే నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ తనదైన శైలిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారన్నారు. మే 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆడారి ఆనంద్‌కుమార్‌ను, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు భీశెట్టి గణేష్, నాయకులు పైడిబాబు, బాబూరావు, సన్యాసిరావు, శ్రీనివాసరావు, సూరిబాబు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు. పోలింగ్‌బూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

40వ వార్డులో....

వైఎస్సార్‌సీపీ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమంతో ప్రజలకు ఎంతో మేలు జరిగిందని, సంక్షేమ పథకాలను కొనసాగాలంటే ఫ్యాను గుర్తుపై ఓటు వేసి, పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ప్రజలకు కోరారు. సోమవారం సాయంత్రం 40వ వార్డు పరిధిలోని ఏకేసీకాలనీ, రాజీవ్‌నగర్ కాలనీల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో నాగేశ్వరరావు పాల్గొన్నారు. గడప గడపకు వెళ్లి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఉక్కు పరిరక్షణకు దేశవ్యాప్త ఉద్యమాలకు సిద్ధం


మాట్లాడుతున్న పోరాట కమిటీ నాయకులు

కూర్మన్నపాలెం : విశాఖ ఉక్కు విషయంలో కార్మికులను రోడ్డున పడేసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అమానుషమని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు అన్నారు. పోరాట కమిటీ ఆధ్వర్యంలో కూర్మన్నపాలెం కూడలిలోని స్టీల్ ప్లాంట్ ఆర్చి వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షల్లో 1173వ రోజు, సోమవారం సంస్థకు చెందిన పలు విభాగాల కార్మికులు, ఉక్కు నిర్వాసితులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల సంపదైన విశాఖ ఉక్కును కాపాడుకోవడం కోసం దేశ వ్యాప్త ఉద్యమాలకు సిద్ధమన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్ శక్తులకు కట్టబెడితే చూస్తూ ఊరుకోబోమన్నారు.